జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 2-10-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 140 పేజీలు: 8 వెల : రూ.7



జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 2-10-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 140 పేజీలు: 8 వెల: రూ.7




# పోలీస్.. అదుర్స్



* నాలుగేళ్లుగా ఆలయాల్లో చోరీలు చేస్తున్న దొంగలు * బృందాలుగా ఏర్పడి ముఠా ఆటకట్టించిన పోలీసులు * ఐదుగురి నుంచి రూ.91.38 లక్షలు స్వాధీనం * మీడియా ముందు ప్రవేశపెట్టిన ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి * పోలీసులను అభినందించిన జిల్లా పోలీస్ బాస్

**శ్రీకాకుళం క్రైం, అక్టోబరు 1 (వార్త):** నాలుగేళ్ల నుంచి ఆలయాలు, ఇళ్లను టార్గెట్‌గా చేసుకుని చోరీలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేసిన దొంగల ముఠా ఆట కట్టించి.. కటకటాలపాల్జేశారు.. శ్రీకాకుళం జిల్లా పోలీసులు. జిల్లాకు చెందిన కొందరు ఓ ముఠాగా ఏర్పడి 2021-24 సంవత్సరాల మధ్య ఏకంగా 32 ఆలయాలు, మూడు రైస్ మిల్లులు, నాలుగు గృహాల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. అంతేగాకుండా ఈ ముఠా ఏపీతో తెలంగాణ రాష్ట్రాల్లో కలిసి 43 నేరాల్లోనూ పాల్పంచుకున్నారు. సీసీ కెమెరాలు లేని టెంపుల్స్‌పై దృష్టిసారించి దొంగతనాలకు పాల్పడేవారన్నారు. ఒకవేళ సీసీ కెమెరాలు ఉంటే కట్టర్స్, ఇతర పరికరాలను ఉపయోగించి నేరాలు చేసేవారన్నారు. సీసీ కెమెరాల డీవీఆర్‌లను ఎత్తుకుపోయి నీటిలో పడవేసేవారు. పొందూరు మండలం నందివాడ గ్రామంలో దుర్గామాత టెంపుల్, ఎచ్చెర్ల మండలంలో శ్రీ చక్రాపురం టెంపుల్, కోటబొమ్మాళి మండలంలో సాయిబాబా టెంపుల్, శివాలయం, గార మండలంలో వెంకటేశ్వర, సాయిబాబా, శ్రీకాకుళం టౌన్‌లో అమ్మవారి టెంపుల్‌తో పాటు పలు టెంపుల్స్‌లో చోరీకి పాల్పడ్డారు. అలాగే మరికొన్ని ఇళ్లు, రైసుమిల్లుల్లోనూ చోరీకి పాల్పడి అందినకాడికి దోచుకుపోయారు. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన సీతంపేట, ఎల్.ఎన్.పేట, హిరమండలం, తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లాకు చెందిన వారు ఐదుగురు ఓ ముఠాగా ఏర్పడి ఈ దురాగతాలకు పాల్పడేవారు. దీంతో పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి ఈ దొంగల ముఠా ఆగడాలకు చెక్ చెప్పారు. ఏ ఒక్క ఆధారాన్ని కూడా వదలకుండా పోలీసులు దర్యాప్తు చేశారు. సాంకేతికతను వినియోగించుకున్నారు. ఆలయాల్లో చోరీల జరిగిన తీరును క్షుణ్నంగా పరిశీలించారు. చోరీలన్నీ ఒకేలా జరుగుతుండడంతో దీన్ని ఓ ముఠాయే చేస్తుందని అభిప్రాయానికి వచ్చారు. పాతనేరస్థులను విచారించారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరిపై దృష్టి సారించారు. ఈ ముఠాలో ఐదుగురు ఉన్నట్టు గుర్తించారు. మాటు వేసి పట్టుకోవడంతో ఈ దొంగల ముఠా ఆగడాలను అడ్డుకున్నారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఠా సభ్యులను ప్రవేశపెట్టారు. రికవరీ చేసిన నగదు, బంగారు, వెండి ఆభరణాలు, చోరీలకు ఏవిధంగా పాల్పడ్డారన్న సమాచారాన్ని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి వివరించారు. 692 గ్రాముల బంగారు ఆభరణాలు, 52కేజీల 880 గ్రామాల వెండి ఆభరణాలు, రూ.3.38,570 నగదుతో పాటు నాలుగు మోటారు బైక్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తం వాటి విలువ సుమారు 91.38 లక్షలు ఉంటుందన్నారు. ఈ కేసుల్లో మరో నలుగురు ముద్దాయిలు కోనసీమ జిల్లాలో అరెస్టయ్యారని తెలిపారు. ఈ కేసులను ఛేదించడంలో సీఐలు, ఎస్ఐలు, పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిలను పట్టుకున్నారన్నారు. శ్రీకాకుళం పట్టణ డీఎస్పీ సీహెచ్ వివేకానంద, జేఆర్‌పురం సీఐ అవతారం, నరసన్నపేట సీఐ జే శ్రీనివాసరావు, ఎచ్చెర్ల ఎస్సై సందీప్ కుమార్, లావేరు ఎస్సై లక్ష్మణరావు, వజ్రపుకొత్తూరు ఎస్సై నిహార్, సిసిఎస్ ఎస్ఐ వెంకటరావుతోపాటు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అభినందించారు.





# చైన్‌స్నాచింగ్

* బైక్‌పై వచ్చి పుస్తెలతాడు లాగి పరారైన దుండగులు
* పలాస, బెండిగేట్, కొర్లాం వద్ద ఘటన
* ఉలిక్కిపడిన జిల్లావాసులు
* రంగంలోకి దిగిన పోలీసు అధికారులు



**పలాస/సోంపేట/వజ్రపుకొత్తూరు, అక్టోబరు1(వార్త):** జిల్లాలో చైన్‌స్నాచింగ్ మళ్లీ మొదలైంది. సోమ, మంగళవారం మూడుచోట్ల చైన్‌స్నాచింగ్ జరగడంతో జిల్లావాసులతో పాటు పోలీసులు కూడా ఉలిక్కిపడ్డారు. ముసుగువేసుకున్న ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి జనమంతా చూస్తుండగానే మహిళల మెడలో బంగారం చైన్‌లను తెంపుకొని పారిపోయారు. వివరాల్లోకి వెళితే.. పలాస కాశీబుగ్గలోని అన్నపూర్ణ థియేటర్ రోడ్డులో చిత్తరెడ్డి సంతోషి మంగళవారం సాయంత్రం ఆరున్నర గంటలకు ఇంటికి వెళుతున్న సమయంలో కేటీ రోడ్డు ఎస్‌ఆర్ షాపింగ్ మాల్ దాటిన తరువాత ఇద్దరు అగంతకులు ముసుగు ధరించి ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలో పుస్తెలతాడును తెంపుకొని పోయారు. ఆమె వెంటనే కేకలు వేయడంతో స్థానికులు ఆ బైక్‌ను వెంబడించారు. అగంతకులు అతివేగంగా పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సీఐ డి.మోహనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జంట పట్టణంలోని సీసీ కెమెరాలను తనిఖీ చేశారు. అలాగే ఉద్దానం మెళియాపుట్టి నుంచి పలాస మండలం గరుడిఖండికి బొమ్మాళి లక్ష్మయ్య, భార్య సరోజనమ్మ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా బెండిగేటు కూడలి వద్ద గుర్తుతెలియని యువకుడు ఆమె మెడలోని సుమారు తులంన్నర బంగారం చైన్‌ను తెంపుకొని పారిపోయారు. ఈ ఘటనపై బాధితురాలు సరోజనమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వజ్రపుకొత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ తెలిపారు. సోంపేట మండలం కొర్లాం హైవే వద్ద ఓ మహిళ మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు మూడు తులాల బంగారు గొలుసును అపహరించారు. కొర్లాం గ్రామానికి చెందిన కె.పుణ్యావతి పొలం పనులు ముగించుకొని ఇంటికి వస్తుంది. ఆ సమయంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు లాక్కునిపోయారు. బాధితురాలు పుణ్యావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సోంపేట సీఐ మంగరాజు తెలిపారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## డ్రైవర్లకు సర్టిఫికెట్లు పంపిణీ

**శ్రీకాకుళం టౌన్, అక్టోబరు 1 (వార్త):** ఏపీఎస్ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ శ్రీకాకుళంలో శిక్షణ పూర్తి చేసుకున్న 16వ బ్యాచ్ డ్రైవర్లకు శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయకుమార్ మంగళవారం సర్టి ఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా భవిష్యత్తులో మంచి డ్రైవర్లుగా గుర్తింపు పొందాలన్నారు. ఈ నెల 4వ వారంలో 18వ బ్యాచ్ మొదలవుతుందని లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగిన వారందరూ కూడా దరఖాస్తు చేసు కోవచ్చన్నారు. 40 రోజులు శిక్షణతోపాటు మెకానికల్ వర్క్, యోగ, వ్యక్తిత్వ వికాసం, ట్రాఫిక్, రోడ్డు ట్రాఫిక్ రూల్స్ మొదలగు అన్నింటి మీద కూడా శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని, తదుపరి బ్యాచ్, ఫీజు ఇతర వివరాలకు 7989723505, 73829 23293 నంబర్లను సంప్రదించాలన్నారు.



## అనారోగ్య సమస్యలు ఉంటే
# పీహెచ్‌సీని సంప్రదించండి
### జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మీనాక్షి

**శ్రీకాకుళం టౌన్, అక్టోబర్1 (వార్త):** ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉంటే పీహెచ్‌సీలను సందర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి. మీనాక్షి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ పది రోజుల పాటు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మదర్ థెరీసా ఆశ్రమంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆశ్రమంలో ఉన్న 30 మంది మహిళలు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు నిర్వహిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని డాక్టర్. బి. మీనాక్షి, డిసిహెచ్ కళ్యాణ బాబు మాట్లాడుతూ వైద్య పరీక్షల నిమిత్తం నెలకు ఒకసారి వైద్య పరీక్షల నిమిత్తం మానసిక వైద్యులను, అలాగే నెలకు రెండు పర్యాయములు సాధారణ తనిఖీలు నిమిత్తం దగ్గర్లో ఉన్న పీహెచ్సీ డాక్టర్, వైద్య సిబ్బందిని పంపడం జరుగుతుందన్నారు. మధుమేహానికి, రక్తపోటుకు సంబంధించిన మందులు పిహెచ్సిలో అందుబాటులో ఉంటాయని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. త్వరలోనే ఆర్థిక సహాయం అందజేస్తానన్నారు. అలాగే వైద్య ఆరోగ్య క్యాంప్ క్లర్క్ సీహెచ్ వెంకట్రావు స్పందించి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి చేతుల మీదుగా రూ.1000లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి, ఆర్బిఎస్కె పిఓ డా. కె. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ ఎడి కె శేషగిరి, డిసిబి కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్, మెడికల్ ఆఫీసర్ కె. విజయశేఖర్, హెల్త్ సూపర్వైజర్ లక్ష్మి, ఎన్సిడి సిబ్బంది, ఎఎన్ఎమ్ లు ఆశావర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవులు పాటించాల్సిందే

**శ్రీకాకుళం టౌన్, అక్టోబరు 1 (వార్త):** శ్రీకాకుళం జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు దసరా సెలవులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఈ నెల 3 నుంచి 13 వరకూ పాటించాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మంగళవారం తెలిపారు. వివిధ పాఠశాలల్లో దసరా సంబరాలు పేరుతో పరోక్షంగా తరగతులు నిర్వహణ, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి ప్రయత్నిస్తే సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా పాఠశాలలు తెరిస్తే apscpcr2018@gmail.com మెయిల్ దృష్టికి తెస్తే చర్యలు చేపడతామని సీతారాం అన్నారు.

## వృద్ధులను ఆదరించాలి



**శ్రీకాకుళం లీగల్, అక్టోబర్1 (వార్త):** నగరంలోని ఖ్యాతి వృద్ధాశ్రమాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసి నాయుడు మంగళవారం సందర్శించారు. వృద్ధులను ఆదరించాలని, వారికి అవసరమైన అన్ని సేవలు సమకూర్చాలన్నారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ జి. ఇందిరప్రసాద్ పాల్గొన్నారు.

## క్షతగాత్రులను ఆదుకున్న తిలక్

**నందిగాం/టెక్కలి, అక్టోబరు 1 (వార్త):** నందిగాం మండలం పెంటూరు గ్రామానికి చెందిన ప్రగడ బాలకృష్ణ, సనపల గోవిం ద్‌లు మంగళవారం ఉదయం బైక్‌పై టెక్కలి వెళుతుండగా గొల్లూరు జాతీయ రహదారి రహదారి దగ్గర వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటు వైపు వెళుతున్న టెక్కలి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ దీన్ని గమనించి తన కారులో క్షతగాత్రులను టెక్కలి జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యసేవలు అందించారు.



# వనాలతోనే మానవ మనుగడ సాధ్యం

### * మొక్కలు నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత * శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ * వమ్మరవెల్లి డైట్ కళాశాలలో వనం మనం

**శ్రీకాకుళం/గార, అక్టోబర్ 1(వార్త):** వనాల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మంగళవారం గార మండలంలోని వమ్మరవల్లి డైట్ కళాశాలలో వనం మనం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. మొక్కలు నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలన్నారు. వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి మొక్కలు పెంచడం తప్పనిసరి అని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అందుకే ఎంతో ప్రతిష్టాత్మకంగా వనం మనం కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పట్టణాల్లో, నగరాల్లో చెట్లను విపరీతంగా నరికి వేయడం వలన ప్రకృతిలో సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. అకస్మాత్తుగా భారీ వర్షాలు కురిసి వరదలు రావడం, ఎండ తీవ్రత అధికంగా ఉండడం వంటి మార్పులు చెట్ల నరికి వేయడం వలన కలుగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రెండు మొక్కలు నాటి, వాటిని సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుమల చైతన్య, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మానసిక ఆరోగ్యం పట్ల..
# ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### * నిర్లక్ష్యం వహిస్తే జీవితం పతనం * సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సీహెచ్ వివేకానంద్ * అవగాహన ర్యాలీ ప్రారంభం

**శ్రీకాకుళం క్రైం, అక్టోబర్ 1(వార్త):** మానసిక ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నిర్లక్షం వహిస్తే జీవితం పతనం అవుతుందని సబ్ డివిజనల్ పోలీస్‌అధికారి సీహెచ్ వివేకానంద్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళం నగరంలో ఆర్.ఎస్.పి ఫౌండేషన్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్... వివిధ స్వచ్ఛంద సంస్థలు కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన ర్యాలీని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యసన విముక్తి శ్రీకాకుళం కోసం ఆత్మ హత్యలు అరికట్టడం కోసం రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పర్యావరణ పరిరక్షణ కోసం శ్రీకాకుళం నగరంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు ఇట్లాంటి అవగాహన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయటం వల్ల సమాజానికి చక్కని సందేశాన్ని ఇచ్చేవారు అవుతారని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో తోటి వ్యక్తులతో పోల్చుకుంటే మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అందువల్లే ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. యునైటెడ్ ఎన్‌జీవో ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చేపట్టిన కలసి నడుద్దాం మనసుని జయిద్దాం అనే కార్యక్రమానికి చక్కని స్పందన లభించిందని డీఎస్పీ అన్నారు. వృత్తిపరమైన వాతావరణంలో మానసిక ఆరోగ్య మద్దతు పెరుగుతున్న అవసరాన్ని నొక్కి చెబుతుందన్నారు. శ్రీకాకుళం జిల్లా స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధి డాక్టర్ యార్లగడ్డ గీతా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి స్వచ్ఛంద సంస్థలు ఇతోధికంగా కృషి చేస్తున్నాయన్నారు. విద్యార్థులు అనవసర విషయాల గురించి ఎక్కువగా ఆలోచించడం వల్ల మానసిక ఒత్తిడి కలుగుతుందన్నారు. దీని వల్ల నిద్ర లేకపోవడం, అతిగా ఆకలి వేయడం వంటివి జరుగుతాయని, మనకు తెలియకుండా తీవ్రమైన అనారోగ్యం బారిన పడుతున్నామని వివరించారు. దీని వల్ల శరీరంలో అవయవాలు దెబ్బతిని మనిషిని శారీరకంగా, మానసికంగా బలహీన పరుస్తున్నాయని తెలిపారు. కొందరు యువత ఒత్తిడిని జయించేందుకు మద్యపానం, డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడుతున్నారని చెప్పారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా మత్తు పదార్థాల బారిన పడి మరిన్ని ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఒత్తిడిని తట్టుకోలేక చిన్నవయసులోనే తనువు చాలిస్తుండడం బాధాకరమైన విషయమని చెప్పారు. ప్రతీ రోజూ ధ్యానం, వ్యాయామం ద్వారా మానసిక ఒత్తిడి నుంచి బయట పడవచ్చునని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురయ్యే వారిలో గుండె జబ్బులు, తీవ్రమైన తలనొప్పి, నిద్రలేమి వంటి సమస్యలు అధికంగా వినిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలమాన్ సింగ్, మీడియా సంఘాల ప్రతినిధులు కె. వేణుగోపాల్, ఎస్.జోగినాయుడు, రిమ్స్ ఆస్పత్రి మానసిక ఆరోగ్య విభాగం వైద్యులు బెండి సాయిరామ్, డాక్టర్ అన్నపూర్ణ, రిమ్స్ వైద్య కళాశాల విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, జెమ్స్ ఇండియన్ ఆర్మీ కాలింగ్ కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.




## స్వర్ణాంధ్ర విజన్‌లో
# ప్రజలు భాగస్వామ్యం కావాలి
### శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, అక్టోబర్ 1(వార్త):** స్వర్ణాంధ్ర విజన్ రూపకల్పనలో ప్రజలందరూ భాగస్వాములై తమ అభిప్రాయాలను తెలపాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించడంలో రాష్ట్రంలోనే శ్రీకాకుళం జిల్లా తొలి స్థానంలో నిలిచిందని, ఇంకా సమయం ఉన్నందున స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని అన్ని వర్గాలను కోరుతున్నట్టు చెప్పారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశమందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తో కలసి రెవిన్యూ ఫ్రీ హోల్డ్ సర్వే, కోర్టు కేసులు, రీ ఓపెన్ గ్రీవెన్స్, ఓటర్ల జాబితా రూపకల్పన, స్వచ్ఛతా హి సేవ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ఉపాధిహామీ పనులు, 100 రోజుల ప్రగతి మొదల్కైన అంశాలపై జిల్లా అధి కారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అభి వృద్ధికి అవసరమైన వనరులెన్నో ఉన్నాయని, వాటిని పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర ప్రోత్సా హకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మీ కోసంలో వచ్చే ఫిర్యాదులను సరైన కారణాలు లేకుండా తిరస్కరించవద్దని, రీ ఓపెన్ చేసిన అర్జీలను నిశితంగా పరిశీలించి అవసరమైన సందర్భంలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్స్‌ను మొదటి తేదినే 95శాతంకు పైగా పంపిణీ చేయ గలుగు తున్నామని తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించిన హౌస్ హోల్డ్ తనిఖీలను ఎన్నికల సంఘం నిర్ణయించిన షెడ్యూల్ మేరకు పూర్తి చేయాలన్నారు. మన ఇల్లు మన గౌరవం హౌసింగ్ కార్యక్రమంలో ప్రతివారం ఖచ్చితమైన పురోగతి ఉండాలన్నారు. ఆయా శాఖల వారీ లక్ష్యాలు, ప్రగతి పై సమీక్షలో చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, డిఆర్ఓ అప్పారావు, ఆర్డీవోలు దొర, భరత్ నాయక్, సీపీవో ప్రసన్న లక్ష్మి, ఐసి డిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవ రావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఆదిత్యుని తాకిన సూర్యకిరణాలు

**అరసవల్లి, అక్టోబరు1 (వార్త):** అరసవల్లి సూర్యనారాయణ స్వామి మూలవిరాట్‌ను మంగళవారం ఉదయం సూర్యకిరణాలు తాకాయి. పెద్ద ఎత్తున భక్తులు ఈ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు తరలివచ్చారు. క్యూలైన్లలో నిల్చొని ఈ దృశ్యాన్ని వీక్షించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ మాట్లాడుతూ బుధవారం కూడా మూలవిరాట్‌కు సూర్యకిరణాలు తాకే అవకాశం ఉందన్నారు.





# వైభవం.. కొత్తమ్మ తల్లి.. జాతర ఉత్సవం

* అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు
* పట్టువస్త్రాలు సమర్పించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు దంపతులు
* పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు
* భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు

**కోటబొమ్మాళి/సంతబొమ్మాళి, అక్టోబర్ 1 (వార్త):** భక్తుల పాలిట కల్పవల్లిగా పేరొందిన కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి జాతర ఉత్సవాలు మంగళవారం ఉదయం అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ కె.వి.మహేశ్వరెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవదాయ శాఖ ఆలయ మేనేజర్ వాకచర్ల రాధాకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్ కేంద్ర, రాష్ట్ర మంత్రులను స్వాగతం పలికారు. వేదపురోహితులు సుసరాపు గణపతిశర్మ, లక్ష్మీకాంతం శర్మలు, అరసవెల్లి ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయంలోనికి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకువచ్చి సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అంబికదర్బారు సంస్థ ఏర్పాటు చేసిన ఐదు అడుగుల అగర బత్తిని వెలిగించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కొత్తమ్మతల్లి కృపా, కటాక్షాలతో తమ కుటుంబం రాజకీయంగా ఇంతటి స్థాయి ఎదిగామని, కొత్తమ్మ తల్లి అండ ఉంటే ఎంతటి పనిన్కైనా చేయించుకోని ముందుకు సాగగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కొత్తమ్మతల్లి ఆలయం నుండి మెయిన్‌రోడ్డు మీదుగా కేంద్రమంత్రులు పాదయాత్రగా వచ్చి కొత్తమ్మ తల్లిని దర్శించుకున్నారు. అలాగే ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద గల కోటదుర్గమ్మతల్లిని కూడా దర్శించుకున్నారు. నరసన్నపేట, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్‌తో పాటు పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పోలీసు, దేవదాయ, తదితర శాఖలు ఏర్పాట్లు చేశారు. కొత్తమ్మతల్లి ఉత్సవాల్లో అన్నదానానికి వ్యాపారవేత్త అందవరపు సంతోష్ కుమార్, బోయిన గోవిందరాజులు లక్ష రూపాయలు విరాళంగా అందించారు.















## దివికేగిన కామేశ్వరరావు మాస్టారు



**పలాస,అక్టోబర్ 1(వార్త):** సాహితీ జగత్తులో తనదైన ముద్ర వేసుకున్న చీకటి కామేశ్వర రావు మాస్టారు కాశీబుగ్గలో గల తన స్వగృహంలో అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఈయన విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు. స్వస్థలం వజ్రపుకొత్తూరు మండలం బైపల్లి గ్రామం కాగా ఈయన అతి నిరుపేద కుటుంబంలో జన్మించి తన స్వయంకృషితో అనేక కళా రంగాలలో రాణించారు. సాహిత్యం సంగీతం నాటకం, దర్శకునిగా, పలు కవితలు, సంకల సంకలనాలు ఆయన నుంచి వెలువడ్డాయి. అనేక కళా రంగాలకు వెన్ను తట్టి ప్రోత్సహించిన చీకటి కామేశ్వరరావు ఇక లేరనే వార్త ఈ ప్రాంత కళాకారులకు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అనేక కళా రంగ సంస్థల్లో లెక్కలేనన్ని అవార్డులు రివార్డులు పొందిన ఘనత ఈయనకు దక్కింది. ఈయన మృతి కళారంగానికి తీరని లోటుగా చెప్పుకోవచ్చు. ఈయన మృతి పట్ల స్థానిక లలిత కళారంజని, జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి, బూర్జి కోటేశ్వరరావు, సినీ నటులు ప్రముఖ జానపద కళాకారులు డాక్టర్ కుమార్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ శివ జ్యోతి, జానపద కళాకారులు కవి జర్నలిస్ట్ వంకల రాజారావు, ప్రముఖ కళాకారులు సంఘ సేవకులు చిన్నాచారి, పెంట ఓం ప్రకాష్, బైపల్లి గ్రామం మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, డాక్టర్ వై రామినాయుడు, భిలాయ్ తెలుగు సమాజ సంఘ ప్రముఖులు మురుపల్లి బాబురావు, లండ రుద్ర మూర్తి, కొండప్ప వెంకటరావు, బర్రి జోగారావు, ఉద్దానం సీనియర్ జర్నలిస్ట్ పొట్టి శివకుమార్, మరో ప్రముఖ కవి బమ్మిడి సుబ్బారావు, కొండల మధుబాబు,పలువురు సాహితీ కళాకారులు తమ సంతాపం ప్రకటించారు.

## కూటమి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చెంపపెట్టు

### ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్



**పలాస,అక్టోబర్ 1(వార్త):**తిరుమల లడ్డు వ్యవ హారంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కూటమి సర్కారుకు చెంప పెట్టానని వైసిపి నేత, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన పలాస వైసీపీ కార్యాల యం ప్రగతి భవన్ వద్ద మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వంటి అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి మాట్లాడాల్సిన తీరు ఇదేనా? అని ప్రశ్నించడంతో పాటు ఏ ఆధారంతో నిర్ధారణకు వచ్చారని సుప్రీంకోర్టు నిలదీసిందన్నారు. 100 రోజుల పాలనలో కూటమి గాలికి వదిలేసి రాజకీయ ప్రత్యర్థి వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులపై దాడులు చేస్తూ.. రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడ వరదల్లో ప్రజలకు సాయం అందించడం, నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించడం ఇలా అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం విఫలం అయిందని, ఈ వైఫల్యానిపై ప్రజా వ్యతిరేకతను దారి మళ్లించేందుకు తిరుమలలో కల్తీ నెయ్యి అంటూ దేవుణ్ని రాజకీయాల్లోకి చంద్రబాబు లాగేరన్నారు. ఈ ఆరోపణ ద్వారా తన మార్కు నీచ రాజకీయానికి మరోసారి తెర తీశారన్నారు. ఉన్నది ఉన్నట్లు కాక.. లేనిది ఉన్నట్లు చూపిస్తూ ప్రజలకు తప్పు దోవ పట్టించడంలో చంద్రబాబు ఆరితేరిపోయాడని డొక్కరి దానయ్య ఎద్దేవా చేశారు. శ్రీవారి ప్రసాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తప్పు దోవ పట్టించే ప్రకటనలు చేసి హిందువులను మోసం చేశారని ఆయన మండిపడ్డారు.

## 'ప్రజ్ఞ'లో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే



**పలాస,అక్టోబర్ 1 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల పద్మనాభాపురం వద్ద ఉన్న ప్రజ్ఞ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే ఉత్సాహంగా సాగింది. ముందుగా జాతీయ సేవ పథకం కొత్త యూనిట్ ను కళాశాల డైరెక్టర్ ఏ వి కె శాస్త్రీ ప్రారంభించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని అని అన్నారు. రాబోయే పబ్లిక్ పరీక్షలకు ప్రతి ఒక్క విద్యార్థి చక్కటి ప్రణాళిక వేసుకొని ముందుకు సాగాలని కోరారు. మంచి ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత స్థానంలో ఉండాలన్నారు. గత ఏడాది ఇంటర్, డిగ్రీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌లు డి.నారాయణరావు, ఖగేష్, ఏవో ఈశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## నేడు మాంసం దుకాణాలు బంద్

**శ్రీకాకుళం టౌన్, అక్టోబరు 1 (వార్త):** గాంధీ జయంతి సందర్భంగా బుధవారం శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో మాంసం, చేపల దుకాణాలు, జంతు వధశాలలో ఎటువంటి వ్యాపారం కొనసాగించకుండా పూర్తి స్థాయిలో మూసివేయాలని కమిషనర్ ఆదేశించారు. ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## నోట్ పుస్తకాలు పంపిణీ

**సంతబొమ్మాళి, అక్టోబర్ 1 (వార్త):** సూరాడవాని పేట మండల పరి షత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జిల్లా మత్స్య కార సహకార సంఘం డైరెక్టర్ సూరాడ జోగారావు సొంతంగా పెన్నులు, పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయి కు ఎదిగి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మూల రవికుమార్, ఉపాధ్యాయులు దుర్గారావు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి..

# కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు

* జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచేశాడు * గత ప్రభుత్వం లో 12 లక్షలు కోట్లు అప్పులు * ప్రస్తుతం రాష్ట్రాన్ని వెంటిలేటర్ నించి అక్షిజన్ వరకు తీసుకొచ్చాం * ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో మంత్రి అచ్చెన్నాయుడు

**సంతబొమ్మాళి, అక్టోబర్ 1(వార్త):** జగన్ తన హయాంలో రూ. 12 లక్షలు కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్నాడని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలం నరసాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ లో పాల్గొన్న మంత్రి అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. తన ఐదేళ్లపాలనలో సంక్షేమ పథకాలు కోసం కేవలం 3లక్షలు కోట్లు ఖర్చు చేశామని గొప్పలు చెప్పు కుంటున్న జగన్ అప్పు చేసిన మిగతా సొమ్ము ఏమి చేశారని మంత్రి ప్రశ్నించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం హయాంలో జరిగిన పనులపై శాఖ ల వారిగా సమీక్షా చేస్తున్నారని త్వరలో నిజాలు నిగ్గ తేల్చుతారని చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గ్రామాలలో జరిగిన అభివృద్ధి తప్పితే జగన్ ప్రభుత్వం హయాంలో ఏ ఒక్కటీ జరగలేదన్నారు. అందుకే నిరంతరం మీలో ఒకడిగా ఉంటూ ప్రజలు సమస్యలు తెలుసుకొని అభివృద్ధి చేస్తానని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇంతటి ఘన విజయానికి మీరే కారణమని అందుకే మీకు శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు వల్ల రాష్ట్రం వెంటిలేటర్ పై ఉందని కేంద్రం సహకారం తో ప్రస్తుతం రాష్ట్రాన్ని వెంటిలేటర్ నుంచి అక్షిజన్ అందే వరకు తీసుకొచమనిమంత్రి



అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశల వారిగా నెరవేర్చుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లులా నడిపిస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలలో భాగంగా దీపావళికి మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ లు అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఉచిత బస్సు సౌకర్యం త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. టెక్కలి నియోజకవర్గం ఈ ఐదేళ్లు ఎంతో వెనకబడి పోయిందని తాను గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకొని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మూలపేట పోర్టు నిర్మాణం పూర్తి అయితే ఈ ప్రాంతం ఎంతో పురోగతి సాదిస్తుందని తెలిపారు పోర్టు, కోస్టల్ కారిడర్ రహదారి పూర్తియితే ఈ పప్రాంతం పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతుందన్నారు. అప్పుడే ఈ ప్రాంతం వాసులు నిరుద్యోగ సమస్య కూడా నెరవేరుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మాజీ పిఏసియస్ అధ్యక్షులు కింజరాపు హరి ప్రసాద్, అట్టాడ రాం ప్రసాద్, మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ మోదీ రామచంద్రరావు, రెడ్డి అప్పన్న, పంగ అసిరినాయుడు, ఎంపీడీఓ ప్రేమలీల, పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దయాలసిస్ కేంద్రాలను పెంచండి

### కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే బెందాళం

**సోంపేట,అక్టోబర్ 1 (వార్త):** ఇచ్ఛాపురం నియోజవర్గ పరిధిలోని కవిటి, సోంపేట, ఇచ్ఛాపురం, కంచిలి మండలాల్లో కిడ్నీ రోగులు అధికంగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతంలోని ఆసుపత్రుల్లో డయాలసిస్ బెడ్లు పెంచాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ కోరారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను ఎమ్మెల్యే నియోకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను తీసుకువెళ్లారు. కొబ్బరి పార్క్ ఆవశ్యకతను వివరించారు. సోంపేట మండలం ఎర్రముక్కాం, ఎకువూరు గ్రామాల మధ్య ఉప్పుటేరుపై వంతెన, రోడ్డు పనుల్లో పురోగతి లేకపోవడంతో అనేక మత్స్యకార గ్రామాలకు చెందిన వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రధాన సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## 'పొలం పిలుస్తుంది' వినియోగించుకోండి

**నరసన్నపేట, అక్టోబరు 1 (వార్త):** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు చేపడుతున్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని సునీత తెలిపారు. మంగళవారం నరసన్నపేట మండలం చోడవరం పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంలో యాజమాన్య పద్ధతులను వినియోగించుకోగలరని మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ



**జలుమూరు, అక్టోబరు1 (వార్త):** జలుమూరు మండలంలోని జడ్పీ హెచ్ స్కూల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం పథకం పని తీరును ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆహార పదార్థాలు వంట శాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. విద్యార్థులకు వేడిగా ఆహార పదార్థాలను రుచిగా వండి పెట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తద్వారా ఆరోగ్యంగా ఉంటామన్నారు.

## ఆసుపత్రికి వెళ్లి పింఛను పంపిణీ

**సారవకోట, అక్టోబరు 1 (వార్త):** అక్కివలస గ్రామానికి చెందిన హనుమంతు ఉత్తరుడు అనారోగ్యంతో శ్రీకాకుళంలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో ఈనెల పింఛన్ను ఆయనకి ఇంజినీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్ ఆసుపత్రికి వెళ్లి అందించారు. వెంకటేష్‌ను మండల టీడీపీ అధ్యక్షుడు కె.వి రమణ అభినందించారు.

## హరిపురంలో రక్తదాన శిబిరం

**మందస, అక్టోబర్ 1(వార్త):** మందస మండలంలోని హరిపురంలో మంగళవారం రక్తదాన శిబిరం జరిగింది. జెమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో శ్రీ కుమార్ కళాశాల, భైరవి ఐటీఐ కళాశాలలు సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్టు కళాశాల అధ్యాపకులు ప్రశాంత్, ఈశ్వరరావు తెలిపారు. విద్యార్థులు 25 బ్లడ్ బాగ్స్ దానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఒక్కో రక్తపు బొట్టుతో ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపాలన్నారు. రక్తదాన ఆవశ్యకతను వివరించారు. జెమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ రాపాక తిరుపతిరావు, మందస మండల ఏరియా మేనేజర్ సాలిన శివ, శ్రీ కుమార్ కళాశాల అధ్యాపకులు తాతారావు, సాలిన లోకేష్, ఐటీఐ అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.






## కూటమి ప్రభుత్వం.. పేదల ప్రభుత్వం

**గార, అక్టోబరు 1 (వార్త):** కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అవ్వతాతలకు ఒకటో తేదీకి నాలుగు వేలు పెంచిన పింఛన్ అందజేసి వారిలో ఆనందం నింపుతోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం కొత్తూరు సైరిగంలో ఎమ్మెల్యే శంకర్ పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గార మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హర్డిల్స్ పోటీలకు సౌమ్య



**వంగర, అక్టోబరు 1 (వార్త):** మండల కేంద్రమైన వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి హర్డిల్స్ పోటీలకు బోద్రోతు సౌమ్య ఎంపిక అయింది. అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా "సేవ్ ద గర్ల్ చైల్డ్" అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో తుంబల లావణ్య ద్వితీయ స్థానం సాదించింది. వీరు మండల స్థాయి ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విషయం విధితమే. వీరికిజిల్లా స్థాయిలో బహుమతులు అందజేశారు. వీరికి గైడ్ టీచర్‌గా ఆంగ్ల ఉపాధ్యాయులు యస్ జయకృష్ణ వ్యవమరించారు. వీరికి మండల ప్రధానోపాధ్యాయురాలు ముద్దాడ రమణమ్మ, మండల విద్యాశాఖాధికారులు ప్రవీణ్ కుమార్, వై.దుర్గారావు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. మంగళ వారం వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఇద్దరు విద్యార్థులను సన్మానించారు. విద్యార్థులు ఎంపిక పట్ల స్థానిక ఉత్తరవల్లి ఎంపీపీ సురేష్ ముఖర్జీ, సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి సభ్యులు బొత్స వాసుదేవరావు నాయుడు లు హర్షం వ్యక్తం చేశారు.



## అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం

**నరసన్నపేట, అక్టోబరు 1 (వార్త):** నరసన్నపేట మండలం, దేవాది గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాల్గొని ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ కట్టుబడి ఇంటి వద్దనే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, కూటమి నాయకులు ధర్మాన అసిరినాయుడు, గొండు లక్ష్మణరావు, సూర్యారావు, గౌరివిల్ల రఘునాథ్, దుంగ గంగారాజు, ధర్మాన సూర్యనారాయణ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**నరసన్నపేట, అక్టోబరు 1 (వార్త):** నరసన్నపేట పట్టణంలోని గొట్టుపల్లి గ్రామంలో నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నత భారత్ అభియాన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేపట్టామని ప్రిన్సిపాల్ డా.లత మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పైన ప్రజలకు అవగాహన కల్పించమన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే గ్రామస్థులు అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టోల్‌ఫీజు ఎగ్గొడుతున్న వాహనచోదకులు

**పలాస, అక్టోబర్ 1(వార్త):** నిబంధనల మేరకు జాతీయ రహదారి మీదుగా లక్ష్మీపురం టోల్ గేటు మీదుగా రావాలసిన భారీ లారీలు దారి మళ్లించి బెండి గేటు మీదుగా కాశీబుగ్గ నుంచి కోసంగి పురము మీదుగా వెళుతున్నారు. హైవేపై నుంచి వెళితే టోల్ ఫీజు చెల్లించాల్సివస్తుందని భావించిన లారీ డ్రైవర్లు రూట్ మార్చి వెళుతున్నారు. కాశీబుగ్గ మీదుగా భారీ లారీలు వెళుతుండడంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోంది.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అభయాంజనేయ స్వామికి పూజలు

**గార, అక్టోబర్ 1 (వార్త):** కె మత్స్యలేశం (పోర్టు కళింగపట్నం) వాడపాలెం గ్రామంలో సాగర సంగమం నదీ తీరాన వేంచేసి యున్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం గంగపుత్ర యువత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, అర్చనలు, తమలపాకులతో పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# చెకుముకి పోటీల విజేత హరిపురం

**మందస, అక్టోబర్ 1(వార్త):** మందస మండలంలోని అంబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలను నిర్వహించారు. ప్రభుత్వ విభాగపు పాఠశాలల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, హరిపురం విద్యార్థులు కంచరాన జ్యోషిత, అందాల రస్మిత, గున్న ప్రణీతలు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సిద్ధార్థ కుమార్ గౌడో, పి.షణ్ముఖ్, పి.ధనుష్ లు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రైవేటు విభాగంలో గీతం హైస్కూల్ (హరిపురం) విద్యార్థులు టి.వివేక్, ఏ.తరుణ్, ఎం జాహ్నవి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎ.సీతమ్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ అధ్యయనం, శాస్త్రీయ ఆలోచన, శాస్త్రీయ ఆచరణలు పెంపొందించడానికి చెకుముకి ప్రతిభా పరీక్షలను ప్రభుత్వం, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించబడి మూఢనమ్మకాలను పారద్రోలడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమములో చెకుముకి కోఆర్డినేటర్ ఎస్. సోమనాథ్, చెకుముకి మండల స్థాయి పరీక్షా నిర్వాహకుడు ఎస్. కోదండరాం, యుటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండ రావు, మజ్జి వైకుంఠరావు, ఎస్.ఆనందరావు, రవికుమార్ పాడి, నల్ల కిరణ్ కుమార్, ప్రశాంత్ కుమార్ మహంతి, సాన కామేశ్వరరావు, సిస్టు ఢిల్లేశ్వరరావు, ఎస్.హరిశంకర్, ఎస్.రమేష్, బి.రామకృష్ణ, బి.ధనుంజయుడు, నల్ల మాధవరావు, సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది భాస్కరరావు, జేజేశ్వరరావు, మాలతీలత, ధనరాజు పాల్గొన్నారు.



### విక్టరీ విద్యార్థుల ప్రతిభ

**పాతపట్నం, అక్టోబర్ 1 (వార్త):** పాతపట్నం మండల స్థాయిలో జరిగిన చెకుముకి సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో విక్టరీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని బయాలజీ ఉపాధ్యాయుడు హేమసుందర రావు తెలిపారు. చెకుముకి వైజ్ఞానిక పరీక్ష నిర్వాహకులు ప్రథమ శ్రేణి సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ను ప్రిన్సిపాల్ శంకరనారాయణ అభినందించారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థులను, ఉపాధ్యాయులను విక్టరీ యాజమాన్య సభ్యులు అప్పారావు, తారకేశ్వర రావు శుభాకాంక్షలు తెలిపారు.

### చెకుముకి సైన్స్ ఫెస్టివల్

**జలుమూరు, అక్టోబరు 1 (వార్త):** జన విజ్ఞాన వేదిక జలుమూరు మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి పరీక్షను లింగాలవలస ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఎంఈవోలు బమ్మిడి మాధవరావు, ప్రసాద్, స్థానిక ప్రధానోపాధ్యాయుడు ఉంగటి అప్పలసూర్య నారాయణ, కేవీఎన్‌జీహెచ్ స్కూల్ హెచ్ఎం ఇప్పిలి వేణుగోపాలరావు, పట్ట భాస్కరరావు, జనవిజ్ఞానవేదిక మండల సెక్రటరీ బమ్మిడి శ్రీనివాసరావు, మండల జేవీవీ ప్రెసిడెంట్ వాన సింహాచలం, స్థానిక ఉపాధ్యాయులు జల్లు రమణమూర్తి, గార విశ్వనాథం, దమయంతి, కాత్యాయనీ పాల్గొన్నారు.




## పొత్తంగిలో సంప్రదాయంగా దసరా ముందస్తు వేడుకలు

**మందస, అక్టోబర్1(వార్త):** మందస మండలంలోని పొత్తంగి ప్రాథమికోన్నత పాఠశాలలో దసరాముందస్తు వేడుకలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. అలనాటి ఏదయా, మీదయా మామీద లేదు.. పాటలు, విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తంగేడు పువ్వులతో రంగు, రంగుల ధనస్సు, బాణాలతో ఇంటింటా తిరుగుతూ అలరించారు. విద్యార్థినిలు సోదమ్మ వేషధారణతో సోదె చెబుతూ గ్రామస్తులను ఆశ్చర్యపరిచారు. కోలాటంతో పాటు నృత్యాలను స్థానికులు ఆస్వాదించారు. సర్పంచ్ దల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దల్లి జానకిరావురెడ్డి విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.ఢిల్లేశ్వరరావు, టి.మురళీకృష్ణ, బి.చిరంజీవి, జి.వసంతనాయుడు, ఎస్.మాధవి, ఎస్ఎంసీ ఛైర్మన్ మోహనరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## నిలిచిన వంతెన నిర్మాణం

**పోలాకి, అక్టోబరు 1 (వార్త):** పోలాకి మండలం వనిత మండల గ్రామం వద్ద నిర్మిస్తున్న వంతెన నిర్మాణం గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయింది. గత టీడీపీ హయాంలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో రూ.72 కోటతో వంతెన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ హయాంలో వంతెన పనులు నిలిచిపోయాయి. ఇటీవలె ఈ పనులను శ్రీకాకుళం నరసన్నపేట ఎమ్మెల్యేలు పరిశీలించారు. ప్రత్యేక దృష్టి సారించి దీని నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.



## పింఛన్ల పంపిణీలో మందస మొదటిస్థానం

**మందస, అక్టోబర్1(వార్త):** సామాజిక భద్రత పింఛన్లు పంపిణీలో జిల్లాలో మందసకు మొదటిస్థానం దక్కింది. ఎన్టీఆర్ పింఛన్ భరోసా పథకంలో భాగంగా 11,535 లబ్ధిదారులకు రూ.4.76కోట్లు మండలానికి విడుదలయ్యింది. ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది 98.05శాతం మంగళవారం పూర్తి చేయగలిగారు. దీంతో మండలానికి ప్రథమస్థానం లభించినట్టు అధికారులు తెలిపారు.

## కాలువలో లారీ



**జలుమూరు, అక్టోబర్1 (వార్త):** లింగాలవలస గ్రామంలోనే కాలువలో గోనెసంచుల లోడుతో వెళుతున్న లారీ చక్రాలు కూరుకుపోయి పక్కకు ఒరిగిపోయింది. కోల్‌కతా నుంచి నారాయణ వలస సంత వద్ద ఉన్న గోడౌన్కు గోనెసంచులతో వచ్చిన లారీ గ్రామం వద్ద నిలిపేందుకు కాలువపై ఎక్కించడంతో సిమెంట్ దిమ్మెలు పలకలు విరిగి లారీ కూరుకుపోయింది. అయితే లారీలో ఉన్న డ్రైవరు, క్లీనరుక్ ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

## వయోవృద్ధులకు వైద్య పరీక్షలు



**నరసన్నపేట, అక్టోబరు 1 (వార్త):** వైద్య శాఖ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఏరియా హాస్పిటల్లో వృద్ధుల కోసం ప్రత్యేకంగా వైద్య సేవలు అందించేందుకు వసతి కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని డీసీహెచ్ఎస్ కళ్యాణబాబు తెలిపారు. మంగళవారం నరసన్నపేట ఏరియా హాస్పిటల్లో ప్రత్యేక గదిని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ..వృద్ధుల అందరికీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. పర్యవేక్షకులు శీను బాబు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పింఛన్లు పంపిణీ



**సారవకోట, అక్టోబర్1 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అంద జేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఉదయం 5.గంటల నుంచే పంపిణీ చేయడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు కత్తిరి రమణ తెలిపారు. మంగళవారం ఉదయం సారవకోట మండలం గుమ్మపాడు పంచాయతీలో ఉదయం 5.గంటలకే అధికారులు చేరుకుని పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని వివరించారు. ఉదయం 7. గంటలకే 40 శాతం పింఛన్లు పంపిణీ చేశామని, శత శాతం పూర్తి చేస్తామని ఆయన అన్నారు.

## రచయిత గౌరీ శంకర్‌కు సన్మానం

**నరసన్నపేట, అక్టోబరు 1 (వార్త):** రాజమండ్రి ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం గత నెల 28 వ తేదిన నిర్వహించిన తెలుగు జాతీయ సదస్సులో నరసన్నపేటకు చెందిన ప్రముఖ రచయిత భమిడిపాటి గౌరిశంకర్ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయనను మంగళవారం విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతిర్మయి, ఆచార్య టీ. సత్యన్నారాయణ కాశీ సంస్కృత విశ్వ విద్యాలయ ఆచార్యులు నల్లన్నయ్య, తదితరులు గౌరిశంకర్‌ను ఘనంగా సత్కరించారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఓటరు నమోదుపై అవగాహన

సోంపేట, అక్టోబరు 1 (వార్త): రాబోవు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలను సోంపేట మండల పిఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా మండలంలో గల వివిధ ఉన్నత పాఠశాలలను సందర్శించి ఓటరుగా నమోదు అయ్యే విధానంపై అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు దాలిబందు చంద్రశేఖర్, జోగారావు, తారకేశ్వరరావు, పురుషోత్తం, వేణుగోపాల్‌లు పాల్గొన్నారు.



# వైద్యులు పరోపకార బుద్ధి కలిగి ఉండాలి

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, అక్టోబర్ 01, (వార్త): నీట్-యూజీ ప్రవేశ పరీక్ష 2024లో ర్యాంకు సంపాదించి, ఎం.బి.బి.ఎస్ వైద్య విద్యలో సీటు సంపాదించిన విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు, విద్యావేత్త, పరోపకారి, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ వేత్త, పశ్చిమబెంగాల్ రెండవ ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి.సి.రాయ్)ను ఆదర్శంగా విద్యార్థులు అందరూ తీసుకోవాలన్నారు. వైద్యులందరూ పరోపకార బుద్ధి కలిగి ఉండి నిరుపేదలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.చిరంజీవి, కె.చక్రపతి, ఐ.ధనుంజయరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## కొండ చాకరాపల్లి ఇసుక రీచ్ నుండి
# మొదలైన ఇసుక తవ్వకాలు



వంగర, అక్టోబర్ 1 (వార్త): వంగర మండలంలో కొండ చాకరాపల్లి గ్రామం వద్ద సువర్ణ ముఖీ నదిలో నుండి ఇసుక పెరకవలు మొదలయ్యాయి. గత అర్ధరాత్రి నుంచి ఇచ్చట నుండి ఇసుకను తరలిస్తున్నారు. ఈ మేరకు కొండ చాకరాపల్లి గ్రామస్థులు వెల్లడించారు. కొండ చాకరాపల్లి గ్రామస్తులు రక్షణ గోడ నిర్మించాలని జిల్లా అధికారులను పదే, పదే కోరినప్పటికీ పట్టించుకున్నట్లు కనిపించే పరిస్థితి లేదు. సువర్ణ ముఖీనదిలో ఇసుక రీచ్ ఏర్పాటు పనులు ముమ్మరంగా ఇటీవల చేసి ఇపుడు ట్రిప్పర్లతో ఇసుకను తరలిస్తున్నారు. ఈ కొండ చాకరాపల్లి నుండి సువర్ణముఖీనది కొత్త ఇసుక రీచ్ నుండి సుమారుగా 75 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను తరలించనున్నట్లు జిల్లా అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇసుక తరలింపును మొదలు పెట్టారు. ఈ ఇసుకను బొబ్బిలి గ్రోత్ సెంటర్ వద్ద డంప్ చేస్తున్నట్లు సమాచారం. ఇసుక తరలింపు మొదలవడంతో కొండచాకరపల్లి గ్రామస్తులు మండిపడుతున్నారు.

## శాంతి నికేతన్‌లో ముందస్తు
# దసరా వేడుకలు




ఇచ్ఛాపురం, అక్టోబర్ 01, (వార్త): స్థానిక శాంతినికేతన్ హైస్కూల్‌లో స్కూల్ చైర్మన్ డి.క్రిష్ణ మూర్తి రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు దసరా వేడుకలు నిర్వహించారు. విధ్యార్థులు అలంకరించిన వివిధ రూపాలు శైలపుత్రి, బాలాత్రిపుర సుందరీ, గాయత్రీదేవి, లలితాదేవి, సరస్వతీదేవి, అన్నపూర్ణాదేవి, మహాలక్ష్మీ, దుర్గాదేవి, మహిషాసురమర్ధినీదేవి అందరిని బాగా అలరించాయి. విధ్యార్థులు వేసిన వివిధ వేషాధారణలు అందరిని ఎంతో అలరించాయి. స్కూల్ చైర్మన్ డి.క్రిష్ణ మూర్తి రెడ్డి దసరా వేడుకల ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు.విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో పండగ జరుపుకున్నారు, అదే విజయదశమి. అని తెలియజేసారు అనంతరంస్కూల్ చైర్మన్ డి. క్రిష్ణ మూర్తి రెడ్డి విధ్యార్థులు వేసిన వివిధ వేషాధారణలు గాను బహుమతులను అందజేసి ప్రోత్సహించారు . ఈ కార్యక్రమం లో స్కూల్ మేనేజర్ కె.సి.పూరి ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, శంకర్, సునీత, తనుజ, శ్రీధర్ ఇంటరక్ట్ ప్రెసిడెంట్ తెజేష్, సెక్రటరీ మోహన్, ప్రియా వైస్ ప్రెసిడెంట్ జిహారిక, జాయింట్ సెక్రటరీ డి.హర్ష వర్ధన్ రెడ్డి, యస్.పి.యల్.జ్యోత్స్నా పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



ఇచ్ఛాపురం, అక్టోబర్ 01, (వార్త): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను సీఎం చంద్రబాబు మరియు ఎమ్మెల్యే అశోక్ బాబు ఆదేశాలు మేరకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారమ్మ, లక్ష్మి, కార్యదర్శి రామకృష్ణ, వెంకటేష్, హరిత, అశోక్, విఆర్ఓ అప్పలరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ గౌరీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మండలం కేశుపురం పంచాయితీ కేశు పురం, సన్యాసి పుట్టుగ, నీలాపుపుట్టుగలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, కిడ్నీ డైయాల్సిస్ వారికి నూతనంగా మంజూరు కాబడి పింఛను 10000, వితంతువులు పింఛను, వృద్ధాప్య పింఛను 4000, ఒంటరి మహిళలు 4000చొప్పున, వికలాంగుల కు 6000చొప్పున ఉదయం 5.30గంటల నుండి మాజీ ఎంపిపి దక్కత డిల్లీరావు, డి.కామేశ్వరరావు, బి.శ్యామ్, జి.భీమరాజు, పి.పురుషోత్తం, కె నరేంద్ర రెడ్డి, ఎస్.హేమసుంర్, ఎం.జానకిరావు, ఎమ్.నీలాద్రి, బి.సంతోష్, కూటమి నాయుకులు, అధికారుల పి.ఉమాపతి, దున్న శంకరరావు, ఆశి విశ్వనాథం, దున్న గోపి, తదితరులు పంపిణీ చేశారు.

## ప్రతి నెల ఒకటో తేదీ నిరుపేదలకు పండగ దినోత్సవం



గార, అక్టోబర్ 01, (వార్త): ప్రతి నెల ఒకటో తేదీన నిరుపేదలకు ఒక పండగ దినోత్సవంగా మారిందని, కళింగపట్నం గ్రామపంచాయతీలో శ్రీకాకుళం నియోజకవర్గం శాసనసభ్యులు గొండు శంకర్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 6 గంటల నుండే జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల నిరుపేదల కుటుంబంలో ఒకటో తేదీన పండగ వస్తుందని ఆయన పేర్కొని, ఉమ్మడి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి, టిడిపి నాయకులు తాళ్లూరి శివ నరసింహ ప్రసాద్ మాస్టారు, మజ్జి సింహాద్రి, విశ్రాంత ఉపాధ్యాయులు బివి నారాయణరావు మాస్టారు, నీలాపు రాజశేఖరావు, పొట్నూరు వైకుంఠరావు, గయా రమేష్, మూర్తి, సచివాలయ సెక్రెటరీ బి సురేష్ కుమార్, లోకేష్ బాబు, బిల్ కలెక్టర్ రాజేశ్వరి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




ఇచ్ఛాపురం, అక్టోబర్ 01, (వార్త): రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఫ్రెషేర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రోబిన్ కుమార్ పాడి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, నిత్యానంద పట్నాయక్, రామకృష్ణ, దుర్యోధన, శివకుమార్, సంతోష్ కుమార్,నాగేశ్వరరావు, సీతమ్మ, వరప్రసాద్, బృందావనం, లోకేష్, రాధ, ఈశ్వరరావు, త్రిపాఠి, మోహన్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో రవి, బాలక్రిష్ణ, అన్వర్,కవిత, గౌరీ శంకర్ పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే ఇసుక మాఫియా



కొత్తూరు, అక్టోబరు 01 (వార్త): రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే ఇసుక మాఫియాకి వరంలా మారిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ అన్నారు. మంగళవారం కొత్తూరు మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే పేదల ఇళ్ళు నిర్మాణానికి ఉచిత ఇసుక అందజేస్తామని చెప్పిన ఈ కూటమి ప్రభుత్వం నేడు ఇసుక మాఫియాకి అండగా ఉంటుందని ఆయన అన్నారు. గత పాలకుల బాటలోనే నేటి పాలకులు కూడా వంశధార నదీ తీరంలోని భూగర్భ జలాలు అడుగంటేలా ఇసుకను దోపిడీ చేస్తున్నారని, ఇసుక అందుబాటులో లేకపోవటం వలన భవననిర్మాణ కార్మికులకు పనులు లేక ఉపాధి కోసం అల్లాడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత నెలలో కొత్తూరు మండలంలోని ఒరిస్సా రాష్ట్ర రశీదులతో ఆంధ్రా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను, నేడు మన్యం జిల్లా భామిని మండలం నుండి తరలిపోతున్న అక్రమ ఇసుక లారీలను కూటమి నాయకులే అడ్డుకొని



దొంగతనానికి ప్రోత్సాహిస్తూ మళ్ళీ వీరే దొంగా..దొంగా..అని అరిచినట్టు ఉన్నదని ఆయన ఏద్దేవా చేసారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం జోరుగా సాగిస్తున్న ఈ ఇసుక అక్రమ రవాణా ర్యాంప్ ల అనుమతులును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో భారీగా ఆందోళన చేపడతామని ఈ సందర్బంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రజల ఆధారభిమానాలు పొందడం టీడీపీకే సాధ్యం

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



మెళియాపుట్టి, అక్టోబరు 1 (వార్త): ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ దారులున్న ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించి ప్రజల ఆదరభిమానాలు పొందడం ఒక్క దేశం పార్టీకి సాధ్యమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఒకటవ తేదీ కావడంతో మంగళవారం నాడు పద్ద గ్రామంలో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో లబ్దిదారులకు 5వేల రూపాయిలను పెన్షన్లను సచివాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధుల నడుమ లబ్దిదారుల ఇళ్ళ వద్దకు చేరుకుని పెన్షనార్ధులకు పెన్షన్ ఎమ్మెల్యే అందించారు. ఆయనతోపాటు తహసిల్దార్ హనుమంతరావు, ఎంపీడీవో చంద్రకుమారి, ఇతర శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి వ్యాసరచన పోటీలో వినాయక విద్యా నికేతన్ ప్రధమ బహుమతి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 01, (వార్త): స్వర్ణాంధ్ర 2047 అంశం పై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు జరిగాయి. రత్తకన్న వినాయక విద్యా నికేతన్ పదో తరగతి విద్యార్థి జి.ప్రేమ్ కుమార్ మండల స్థాయిలో ప్రధమ బహుమతి సాధించారు. కరస్పాండెంట్ కృష్ణ మూర్తి, ఎంఈవో అప్పారావులు అభినందించారు.



## వనాలతోనే మానవ మనుగడ సాధ్యం

### వమ్మరవెల్లి డైట్ కళాశాలలో వనం మనంలో శ్రీకాకుళం నియోజకవర్గం శాసనసభ్యులు గొండు శంకర్

గార, అక్టోబర్ 01, (వార్త): వనాల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని శ్రీకాకుళం నియోజకవర్గం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. మండలంలోని వమ్మరవల్లి డైట్ కళాశాలలో వనం మనం కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కళాశాల ఆవరణలోని సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని పిలుపునిచ్చారు. వాతావరణంలో పెరుగుతున్న





కాలుష్యాన్ని నియంత్రించడానికి మొక్కలు పెంచడం తప్పనిసరి అని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతకైనా దోహదం చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అందుకే ఎంతో ప్రతిష్టాత్మకంగా వనం మనం కార్యక్రమాలను నిర్వహిస్తుందని అంటూ పట్టణాల్లో, నగరాల్లో చెట్లను విపరీతంగా నరికి వేయడం వలన ప్రకృతిలో సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. అకస్మాత్తుగా భారీ వర్షాలు కురిసే వరదలు రావడం, ఎండ తీవ్రత అధికంగా ఉండడం వంటి మార్పులు చెట్ల నరికి వేయడం వలన కలుగుతోందని సూచించారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రెండు మొక్కలు నాటి, వాటిని సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ తిరుమల చైతన్య, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీలో ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, అక్టోబర్ 01, (వార్త): కూటమి ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన హామీలలో ఒకటైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాతపట్నం మండలం కాగువాడ గ్రామంలో మంగళవారం ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, ఫించన్ లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



### రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 01, (వార్త): పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ వైకుంఠరావు చెప్పారు. అండర్ 19 క్రికెట్ పోటీలో చరణ్ తేజ్ సిద్ధు, అండర్ 17 విభాగంలోమనోజ్, అండర్ 14 లోచేతన్, శ్యాం, సాయి వర్ష నెట్ బాల్ పోటీ అండర్ 17లో సూర్య చరణ్, చెస్ పోటీల్లో కొణతాల చైతన్య రెడ్డి, వాలీ బాల్ పోటీలో పావని, సంధ్య, పవిత్ర, బ్యాడ్ మెంటన్ పోటి లోకీర్తి ప్రసన్న ఎంపికయ్యారు.



# పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి






పోలాకి, అక్టోబర్ 01, (వార్త): ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన పుస్తకాలను విద్యార్థులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు ఆదరించాలని, ఇక్కడ ఏ సమస్యలు ఉన్నాయో వాటిన్నింటికి పరిష్కారం కృషి చేస్తానని, అలాగే ఆట స్థలం, మౌలిక వసతులు కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, బొమ్మాళి బలరాం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మత్తుకు చిత్తు అవ్వొద్దు... దూరంగా ఉండాలి



వంగర, అక్టోబర్ 1 (వార్త): మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని, వ్యసనాలకు దూరంగా ఉండాలని వంగర ఎస్ఐ షేక్ శంకర్, మద్దువలస కాలేజీ ప్రిన్సిపాల్ కొరటాన నారాయణరావు అన్నారు. మంగళవారం మద్దు వలస జూనియర్ కాలేజి విద్యార్థులతో మత్తు పదార్థాలపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మత్తు పదార్థాలకు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇటీవల యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసల వుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని అన్నారు. దీంతో తల్లిదండ్రులు ఎంతో మానసిక ఒత్తిడి లోనై అనుభవిస్తున్నారు యువత చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రమ శిక్షణతో కూడిన ఉన్నత విద్యను నభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. డ్రగ్స్ మత్తులో యువత నేడు అనేక నేరాలు చేస్తున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. ఎవరికైనా అక్రమ మద్యం తయారీ కానీ, రవాణా గురించి గానీ తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా లెక్చరర్ల సిబ్బంది, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 01, (వార్త): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టౌన్ ఎస్ఐ ఈ.చిన్నం నాయుడు అన్నారు. జ్ఞాన భారతి సిబిఎస్ఈ సీనియర్ సెకండరీ స్కూల్లోసెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవా క్యాంపెయిన్ -2024 కార్యక్రమాలలో భాగంగా జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సెక్రెటరీ, సీఈవో జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుండి దాసన్నపేట, బస్టాండ్ హాస్పిటల్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద జోహార్ ఖాన్ పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇంగ్లీష్ తెలుగు హిందీ ఒరియా భాషలలో విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో ప్రతిజ్ఞ కార్యక్రమాలలో ఇచ్ఛాపురం పట్టణ ఎస్ఐ చిన్నమనాయుడు కూడా పాల్గొన్నారు. విద్యార్థులను అభినందించారు.



# స్పెషల్ గై ఫౌండేషన్ ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 01, (వార్త): మండలం డొంకురు గ్రామానికి చెందిన దయసాగర్ అనే ఆరో తరగతి విద్యార్థికి భుజానికి గాయం అయింది. నిరుపేద కుటుంబం కావడంతో చికిత్స కొరకు పాఠశాల ఉపాధ్యాయులు సూచిన మేరకు స్పెషల్ గై ఫౌండేషన్ మరియు సాలిన పుట్టుగ యువత సంయుక్తంగా 15300 ఆర్థిక సహాయం చేశారు. దీనికి సహకరించిన సాలీనాపుట్టుగా యువతకు ఫౌండేషన్ ప్రతినిధులకు ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413